APTEL/26/A4269


అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ గురువారం 08 అక్టోబర్ 2026 సంపుటి: 01 సంచిక :133 పేజీలు : 04 వెల: 2-00/-

నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు.. వాటిని మెడల్స్ గా భావిస్తా

- తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌పై స్పందించిన రాహుల్ గాంధీ
- తనపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని వెల్లడి
- 'ఇండియా' కూటమి ఎంపీలతో ఖర్గే భోజన సమావేశం



నిన్న ఈసీ కార్యాలయం ముట్టడి నేపథ్యంతో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను తేలిగ్గా తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తన లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్ని ఎఫ్ఐఆర్ లు నమోదు చేసుకున్నా తానేమీ వెనుకంజ వేయబోనని, ఆ కేసులను మెడల్స్ గా భావిస్తానని అన్నారు. సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందేని మిగతా 2లో

దేశం ముందు ఐదు భారీ లక్ష్యాలను ఉంచి, వాటిని సాధించి తీరాలి

- ఐదు లక్ష్యాలు నిర్దేశిస్తూ.. భారతీయులకు సరికొత్త నినాదం ఇచ్చిన ప్రధాని మోదీ
- 'మనం సాధించగలం' అంటూ మోదీ నినాదం
- ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని మోదీ
- 2047 నాటికి వికసిత భారత్‌తో పాటు ఐదు భారీ లక్ష్యాల ప్రకటన



ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజల్లో సరికొత్త స్ఫూర్తిని నింపుతూ "మనం సాధించగలం" అనే కొత్త నినాదాన్ని ఇచ్చారు. తాను ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, మిగతా 2లో

25 ఏళ్ల నిరంతర నాయకత్వం.. మోదీ ప్రస్థానం దేశానికి స్ఫూర్తి



- గుజరాత్ ముఖ్యమంత్రి నుంచి దేశ ప్రధానిగా విశిష్ట సేవలు
- దేశ ప్రయోజనాలు, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకుడు
- రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, మహిళా సాధికారతకు పెద్దపీట
- ప్రధాని నరేంద్ర మోదీకి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందనలు

ప్రభుత్వ నాయకత్వంలో నిరంతరంగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, 2014 నుంచి భారత ప్రధానమంత్రిగా దేశానికి సారథ్యం వహిస్తున్న మోదీ ప్రస్థానం క్రమశిక్షణ, పట్టుదల, మిగతా 2లో

- ఉద్యోగులకు రెండు పెండింగ్ ని డీఏలు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం
- అక్టోబర్ జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపు
- ప్రభుత్వంపై ఏటా రూ. 2,500 కోట్ల అదనపు భారం
- దసరా పండుగ ముందు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది.
- పెండింగ్‌లో ఉన్న రెండు విడతల కరవు భత్యాన్ని (డీఏ) మంజూరు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.
- ఈ నెల 1వ తేదీన జరిగిన మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులను వెలువరించింది
- ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, 2024 జనవరి 1 నుంచి డీఏ 33.67 శాతం నుంచి 37.31 శాతానికి, 2024 జులై 1 నుంచి 40.04 శాతానికి పెరగనుంది.

ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక..

రెండు డీఏలు విడుదల

మొత్తం 6.37 శాతం పెరగనున్న కరువు భత్యం



దసరా పండుగ ముందు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. పెండింగ్‌లో ఉన్న రెండు విడతల కరవు భత్యాన్ని (డీఏ) మంజూరు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 1వ తేదీన జరిగిన మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులను వెలువరించింది.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, 2024 జనవరి 1 నుంచి డీఏ 33.67 శాతం నుంచి 37.31 శాతానికి, 2024 జులై 1 నుంచి 40.04 శాతానికి పెరగనుంది. దీంతో ఉద్యోగుల డీఏ మొత్తం 6.37 శాతం పెరిగినట్లయింది. పెరిగిన డీఏను అక్టోబరు నెల వేతనంతో కలిపి చెల్లించనున్నారు. అంటే నవంబరు 1వ తేదీన ఈ మొత్తం ఉద్యోగుల ఖాతాల్లో జమ కానుంది.2024 జనవరి నుంచి 2026 సెప్టెంబర్ వరకు పేరుకుపోయిన బకాయిలను జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) ఖాతాల్లో జమ చేస్తారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) పరిధిలోకి వచ్చే వారికి ఈ బకాయిలను విడతల వారీగా చెల్లించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మిగతా 2లో

'ఓట్ చోరీ, సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉంది



- త్వరలో బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం.. బండి సంజయ్ నోట ఆసక్తికర మాటలు!
- బీజేపీ తనకు ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్న కేంద్ర మంత్రి
- ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని వ్యాఖ్య
- పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాదని వెల్లడి
- కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి డ్రామాలని విమర్శ

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు త్వరలో తెలంగాణ బీజేపీలో కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే ప్రచారం జరుగుతున్న వేళ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ తనకు ఎన్నో పదవులు, అవకాశాలు ఇచ్చిందని చెప్పారు. తాను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని, కార్యకర్తగా పార్టీ కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని మిగతా 2లో

రాయలసీమకు ఏం చేశారు రూ.24,000 కోట్లు ఎక్కడ?

చంద్రబాబూ.. నీది నోరా లేకపోతే ఏంటి?: ఆర్కే రోజా ఆగ్రహం

- రాయలసీమలో కరవు, సాగునీటి సమస్యలపై ప్రభుత్వం విఫలమైందని రోజా విమర్శ
- కరవు, చంద్రబాబు కవలలుగా అభివర్ణన
- ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రకటించాలని సవాల్



ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాయలసీమలో కరవు, సాగునీటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, అభివృద్ధిపై కేవలం గొప్పలు చెబుతోందని ఆమె ఆరోపించారు. చిత్తూరులో మీడియాతో ఆమె మాట్లాడుతూ, మిగతా 2లో

కరోనా, ఎల్‌నినో కంటే కాంగ్రెస్ డేంజర్



- ఓ వైపు కరెంటు కోతలు.. మరోవైపు జనంపై బిల్లుల వాతలు
- ట్రూ అప్ చార్జీల పేరిట రూ.5,420 కోట్ల వసూలు దుర్మార్గం
- విద్యుత్ సంస్థలను అప్పుల ఊబిలోకి నెట్టి జనంపై భారం

ఓ వైపు కరెంటు కోతలు, మరో వైపు విద్యుత్ బిల్లుల వాతలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం మిగతా 2లో

రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే

సీఎం, డిప్యూటీ సీఎం ధ్యేయం

రాష్ట్రాన్ని పచ్చదనంతో సస్యశ్యామలం చేద్దాం

- హరిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కడియం నర్సరీ రైతుల భాగస్వామ్యం ఎంతో కీలకం
- నర్సరీ రైతులకు స్థిరమైన మార్కెట్ అవకాశాలు కల్పిస్తాం.
- పర్యావరణ పరిరక్షణకు పచ్చదనం పెంపు మరింత కీలకం
- కడియంలోని సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ రైతుల సమావేశంలో ఏపీ గ్రీన్ ఎర్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ శ్రీ నాగబాబు



రాష్ట్రాన్ని గ్రీన్ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రత్యేక దృష్టితో కృషి చేస్తున్నారని ఏపీ గ్రీన్ ఎర్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ శ్రీ నాగబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ సాధించాలనే మిగతా 2లో

2027 మార్చి నాటికి 4,500పైగా క్లినిక్‌ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం



- గ్రామీణులకు నాణ్యమైన వైద్యం
- గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు కీలకపాత్ర పోషిస్తాయని మంత్రి సత్యకుమార్ చెప్పారు.
- రాష్ట్రంలో నిర్మించిన 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్-విలేజ్ హెల్త్ క్లినిక్' భవనాలను ఆయన ప్రారంభించారు.


గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు కీలకపాత్ర పోషిస్తాయని మంత్రి సత్యకుమార్ చెప్పారు. రాష్ట్రంలో నిర్మించిన 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్-విలేజ్ హెల్త్ క్లినిక్' భవనాలను మిగతా 2లో

- పాతికేళ్ల ప్రజా ప్రస్థానం.. ప్రధాని మోదీకి ఏపీ కేబినెట్ అభినందన తీర్మానం
- 25 ఏళ్ల ప్రజా ప్రస్థానాన్ని కొనియాడిన రాష్ట్ర మంత్రివర్గం
- భారత్ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై పెంచారని ప్రశంస
- దూరదృష్టి, సమర్థ పాలనతో దేశానికి దిశానిర్దేశం చేస్తున్నారని కితాబు
- దేశసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష
- 'తల్లికి వందనం', విదేశీ వర్సిటీల పాలసీపై కేబినెట్ కీలక నిర్ణయం.. 12 అజెండా అంశాలకు ఆమోదం
- సీఎంను కలిసిన ఆసియా క్రీడల విజేతలు.. 8 పతకాలపై చంద్రబాబు అభినందనలు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఆయనకు ఘనంగా అభినందనలు తెలియజేసింది.

కేబినెట్ కీలక నిర్ణయం.. 12 అజెండా

అంశాలకు ఆమోదం

సీఎంను కలిసిన ఆసియా క్రీడల విజేతలు..



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఆయనకు ఘనంగా అభినందనలు తెలియజేసింది. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దేశానికి స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని అందిస్తున్నారని కొనియాడుతూ రాష్ట్ర కేబినెట్ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది. అసాధారణ క్రమశిక్షణ, నిబద్ధత, మిగతా 2లో

'కొందరు తమ స్వార్థంతో పార్టీని వీడవచ్చు.

గడ్డి తిన్నవారే పార్టీ వీడారు.



- కొందరు తమ స్వార్థ ప్రయోజనాలతో వైఎస్సార్‌సీపీని వీడవచ్చని శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు.
- వైఎస్సార్‌సీపీలో ఉన్నప్పుడు కొందరిని విమర్శించిన టీడీపీ నేతలు.. ఇప్పుడు వారినే తమ పార్టీలోకి తీసుకుంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

విజయనగరం: కొందరు తమ స్వార్థ ప్రయోజనాలతో వైఎస్సార్‌సీపీని వీడవచ్చని శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. మిగతా 2లో

నా లక్ష్యం 100 ఎఫ్ఐఆర్‌లు.. వాటిని మెడల్స్ గా భావిస్తా

పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో నేడు జన్‌పథ్‌లోని సాగర్ రత్న రెస్టారెంట్‌లో విపక్ష ఎంపీల భోజన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని, 'ఓట్ల దొంగతనం' అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా మాట్లాడుతూ.. 'ఇది లంచ్ మాత్రమే కాదు, ఒక లాంచ్ కూడా కావచ్చు' అని చమత్కరించారు.కాగా, మంగళవారం 'ఓట్ల దొంగతనం' జరిగిందంటూ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిన్న విపక్ష ఎంపీలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు నేతలు ఆకాశవాణి భవన్‌లోకి ప్రవేశించి సుమారు 8 గంటల పాటు బైఠాయించారు. అనుమతి లేకుండా భవనంలోకి ప్రవేశించినందుకు పోలీసులు వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.ఈ ఎఫ్ఐఆర్‌పై స్పందిస్తూ రాహుల్ గాంధీ, "నాపై ఇప్పటికే 45 ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయి. నా లక్ష్యం 100" అని తేలికగా వ్యాఖ్యానించారు. భోజన భేటీ అనంతరం, ఎంపీలందరూ జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు సిద్ధంగా ఉన్న బస్సుల్లో బయలుదేరారు. మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, జ్ఞానేశ్ కుమార్ కలిసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో, పోలీసులు జంతర్ మంతర్, ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లే మార్గాల్లో భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు.

దేశం ముందు ఐదు భారీ లక్ష్యాలను ఉంచి, వాటిని సాధించి తీరాలి

బుధవారం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశం ముందు ఐదు భారీ లక్ష్యాలను ఉంచి, వాటిని సాధించి తీరాలని పిలుపునిచ్చారు.సరిగ్గా పాతికేళ్ల క్రితం, 2001 అక్టోబర్ 7న నరేంద్ర మోదీ తొలిసారిగా గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కేశూభాయ్ పటేల్ తర్వాత రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రత్యేకమైన రోజును కేవలం జ్ఞాపకాలకే పరిమితం చేయకుండా, దేశం కోసం కొత్త సంకల్పం తీసుకునే రోజుగా ఆయన మలిచారు. "ఈ రోజు కేవలం గతాన్ని స్మరించుకునేది మాత్రమే కాదు, మన సంకల్పంలో కొత్త శక్తిని నింపే రోజు. మనం ఏదైనా సాధించగలమనే వాగ్దానాన్ని పునరుద్ఘాటించే రోజు" అని మోదీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యంతో పాటు మరో ఐదు కీలక లక్ష్యాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల ముందుంచారు. అవి:

1. ప్రపంచంలోని మొదటి మూడు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్‌ను నిలపడం.
2. ఆత్మనిర్భర్ భారత్ (స్వయం సమృద్ధి) సాధించడం.
3. భారత్‌ను ప్రపంచ తయారీ కేంద్రంగా (గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్) తీర్చిదిద్దడం.
4. ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడం.
5. అంతరిక్షంలోకి మానవసహిత యాత్రను చేపట్టడం.

ప్రధాని మోదీ ఒక్కో లక్ష్యాన్ని ప్రకటిస్తున్నప్పుడు, స్టేడియంలోని వేలాది మంది ప్రజలు "మనం సాధించగలం" అంటూ మిన్నంటేలా నినదించారు. ఈ ఉత్సాహం, ఆత్మవిశ్వాసం అసాధారణమైనవని ప్రధాని ప్రశంసించారు.గతంలో సంక్షోభాలు తలెత్తినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యేదని, కానీ నేడు సంక్షోభ సమయాల్లో భారత్ చూపుతున్న పటిష్ఠత, స్థితిస్థాపకత గురించి ప్రపంచం చర్చించుకుంటోందని మోదీ అన్నారు. "ఒకప్పుడు దేశంలో విధానపరమైన స్తబ్దత (పాలసీ పెరాలిసిస్) గురించి చర్చ జరిగేది. నేడు సంస్కరణల ఎక్స్‌ప్రెస్ గురించి మాట్లాడుకుంటున్నారు" అంటూ అప్పటి యూపీఏ-2 ప్రభుత్వాన్ని ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. చిన్న లక్ష్యాలు పెట్టుకోవడం దేశ సామర్థ్యాన్ని తక్కువ చేయడమేనని, అందుకే భారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాలన్నీ 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకేనని మోదీ స్పష్టం చేశారు.ప్రతిపక్షాల నుంచి విమర్శలు, నిరసనలు ఎదురవుతున్న తరుణంలో, ఈ కార్యక్రమం ద్వారా పార్టీ శ్రేణుల్లో, మద్దతుదారుల్లో మోదీ ఆత్మవిశ్వాసం నింపే ప్రయత్నం చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) విషయంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ సాగుతున్న నిరసనలు, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆరోపణలు, యూజీసీ మార్గదర్శకాలపై వ్యతిరేకత వంటి సవాళ్లను ప్రభుత్వం ఎదుర్కొంటోన్న నేపథ్యంలో, ప్రధాని ప్రసంగం బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది.

25 ఏళ్ల నిరంతర నాయకత్వం.. మోదీ ప్రస్థానం దేశానికి స్ఫూర్తి

ప్రజాసేవ పట్ల అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. గుజరాత్‌లో ప్రజల విశ్వాసాన్ని చూరగొని, జాతీయ స్థాయిలో వరుసగా మూడు లోక్‌సభ ఎన్నికల్లో విజయాన్ని సాధించడం ఆయన నాయకత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని చాటుతోందన్నారు. దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న మోదీ గారి నాయకత్వం దేశానికి స్ఫూర్తిదాయకం. 25 ఏళ్ల ఈ ప్రస్థానం ప్రజాసేవకు అంకితమైన విశిష్ట అధ్యాయంఅని మంత్రి కొనియాడారు. రైతు సంక్షేమాన్ని దేశాభివృద్ధిలో కీలక భాగంగా భావిస్తున్న మోదీ, పీఎం కిసాన్ ద్వారా రైతులకు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నారని అచ్చెన్నాయుడు అన్నారు. జన్‌ధన్ ద్వారా బ్యాంకింగ్ సేవలను ప్రజలకు చేరువ చేయడం, ప్రత్యక్ష నగదు బదిలీలతో సంక్షేమ ప్రయోజనాలను లబ్ధిదారులకు అందించడం, డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడం వంటి చర్యలు సామాన్యుల జీవితాల్లో మార్పుకు దోహదపడ్డాయని పేర్కొన్నారు. పేదలకు గృహాలు, తాగునీరు, ఆరోగ్య సేవలు అందించడంపై దృష్టి సారించడంతో పాటు మహిళల సాధికారత, యువతకు నైపుణ్యాలు, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణకు ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధి, స్వదేశీ ఉత్పత్తులకు ప్రోత్సాహం, శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతితో స్వావలంబన దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. అంతర్జాతీయ వేదికలపై భారతదేశ ప్రతిష్ఠను పెంచడంలో మోదీ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని మంత్రి అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే 'వికసిత్ భారత్' సంకల్పం భావితరాలకు మెరుగైన భవిష్యత్తును అందించే దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ తనవంతు భాగస్వామ్యాన్ని అందించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రైతుల అభ్యున్నతి, ఉపాధి అవకాశాల విస్తరణ, సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. మోదీ సంపూర్ణ ఆరోగ్యంతో మరెన్నో ఏళ్లు దేశానికి సేవలందించాలని ఆకాంక్షిస్తున్నాను. 25 ఏళ్ల నిరంతర నాయకత్వాన్ని పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా వారికి నా హృదయపూర్వక అభినందనలు అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

'ఓట్ చోరీ, సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉంది

బీజేపీ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో 'సేవా జ్యోతి' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్.. కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పడం అంతా డ్రామానేనని విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై పోరాడే సత్తా బీఆర్ఎస్‌కు లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు.ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ సహా విపక్షాలు చేస్తున్న విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. 'ఓట్ చోరీ, సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉందని ఆరోపించారు. 1946లో కాంగ్రెస్ పీసీసీలన్నీ సర్దార్ పటేల్ ప్రధాని కావాలని ప్రతిపాదించినా.. నెహ్రూను ప్రధాని చేశారని విమర్శించారు. దేశంలో బోగస్ ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్సే చెప్పిందని, ఇప్పుడు వాటిని తొలగిస్తుంటే ఎందుకు అభ్యంతరం చెబుతోందని ప్రశ్నించారు.ప్రధాని మోదీకి ఓటు, సీటు చోరీ చేయాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబం, బినామీ ఆస్తులు, వారసత్వ రాజకీయాలు ఆయనకు అవసరం లేదని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ సహా కొన్ని పార్టీలు చెప్పే మాటలు నమ్మి యువత మోసపోవద్దని బండి సంజయ్ సూచించారు. 2014కు ముందు, ఇప్పటి భారత్‌ను పోల్చి చూడాలని కోరారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధ సంస్థ అని, అది బీజేపీ జేబు సంస్థ కాదన్నారు. రాజ్యాంగ సంస్థను బదనాం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు.ఎన్నికల సంఘాన్ని కలవాలంటే అపాయింట్‌మెంట్ తీసుకోవాలని రాహుల్ గాంధీకి సూచించారు. వందల మందితో వెళ్లి దాడి చేస్తే పోలీసులు అడ్డుకోక ఏం చేస్తారని ప్రశ్నించారు. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు అనర్హుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడమే ఎస్ఐఆర్ లక్ష్యమన్నారు.తెలంగాణలో అక్రమ చొరబాటుదారుల ఓట్లపై కూడా బండి సంజయ్ ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోనే 30 వేలకు పైగా రోహింగ్యాల ఓట్లు ఉన్నాయని అన్నారు.

2027 మార్చి నాటికి 4,500పైగా క్లినిక్‌ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

ఆయన ప్రారంభించారు. కృష్ణా జిల్లా నందివాడ మండలం జొన్నపాడులో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. అక్కడి నుంచే రాష్ట్రంలోని 267 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్-విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 2027 మార్చి నాటికి 4,500పైగా క్లినిక్‌ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను జనవరి నుంచి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి జి.వీరపాండియన్, కమిషనర్ చక్రధర్‌బాబు, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఎండీ బి.స్మరణ్‌రాజు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యేలు యార్లగడ్డ, వెనిగండ్ల, కాగిత, వర్ల, కలెక్టర్ పాల్గొన్నారు.

'కొందరు తమ స్వార్థంతో పార్టీని వీడవచ్చు. గడ్డి తిన్నవారే పార్టీ వీడారు.

వైఎస్సార్‌సీపీలో ఉన్నప్పుడు కొందరిని విమర్శించిన టీడీపీ నేతలు.. ఇప్పుడు వారినే తమ పార్టీలోకి తీసుకుంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో వైఎస్సార్‌సీపీని వీడిన వారిని ఉద్దేశించి 'గడ్డి తిన్నవారే పార్టీ వీడారు' అంటూ మండిపడ్డారు.మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తాజాగా మాట్లాడుతూ..'కొందరు తమ స్వార్థంతో పార్టీని వీడవచ్చు. గడ్డి తిన్నవారే పార్టీ వీడారు. వైఎస్సార్‌సీపీలో ఉన్న వాళ్లని బాలకృష్ణ, కళా వెంకటరావులు విమర్శించి ఇప్పుడు వారినే టీడీపీలోకి తీసుకున్నారు. ఇప్పుడు వాళ్లు పునీతులు అయిపోయారా?. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అన్ని గ్రామాల్లో పోటీ చేయాలి. పుకార్లను నమ్మకుండా పార్టీ శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. గ్రామాల్లో ఏకాభిప్రాయంతో పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు.రెండేళ్లలో వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వస్తుంది. అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతాయి. టీడీపీ ప్రభుత్వం పోలవరం ఎత్తు తగ్గించేశారు. అందువలన సుజల స్రవంతికి నీరు వచ్చే పరిస్థితి లేదు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే ఎత్తిపోతల పథకంతో సాగునీరు ఇస్తాం. వైఎస్సార్‌సీపీ గుర్తింపు కార్డు ఉన్న వారంతా వైఎస్ జగన్ సైన్యం. రానున్న ప్రభుత్వంలో వీరిదే అధికారం అని కామెంట్స్ చేశారు.

ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక.. రెండు డీఏలు విడుదల

ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వ ఖజానాపై ఏటా సుమారు రూ. 2,500 కోట్ల అదనపు భారం పడనుందని అంచనా. కేవలం బకాయిల చెల్లింపు కోసమే దాదాపు రూ. 6,174 కోట్లు అవసరమవుతాయి. తాజా పెంపుతో రాష్ట్రంలోని సుమారు 7 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, ఇతర అర్హత కలిగిన సిబ్బంది లబ్ధి పొందనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు, ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే వెల్లడించారు.తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగుల డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ)ను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం 37.31 శాతంగా ఉన్న డీఏను 40.04 శాతానికి పెంచింది. ఈ పెంపును 2024 జూలై 1 నుంచి అమలు చేయనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. డీఏ పెంపు కారణంగా ఉద్యోగుల బేసిక్ జీతంపై 6.43 శాతం మేర జీతాలు పెరగనున్నాయి.కాగా, పెరిగిన డీఏను 2026 అక్టోబర్ నెల జీతంతో కలిపి ఉద్యోగులకు చెల్లించనున్నారు. అలాగే 2024 జూలై నుంచి 2026 సెప్టెంబర్ వరకు పెరిగిన డీఏకు సంబంధించిన బకాయిలను కూడా ఉద్యోగులకు చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ బకాయిలను ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాల్లో జమ చేయనున్నారు.రివైజ్డ్ పే స్కేల్-2020 ప్రకారం పనిచేస్తున్న ఉద్యోగులకు డీఏను 37.31 శాతం నుంచి 40.04 శాతానికి పెంచారు. అదేవిధంగా 2015 పే స్కేల్ కింద ఉన్న ఉద్యోగులకు డీఏ 78.06 శాతం నుంచి 81.728 శాతానికి పెరిగింది. UGC/AICTE పే స్కేల్-2016 కింద ఉన్న ఉద్యోగులకు డీఏను 50 శాతం నుంచి 53 శాతానికి పెంచారు. UGC/AICTE పే స్కేల్-2006 ఉద్యోగులకు డీఏ 239 శాతం నుంచి 246 శాతానికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఇక పార్ట్‌టైమ్ అసిస్టెంట్లు, గ్రామ రెవెన్యూ అసిస్టెంట్లకు కూడా ప్రభుత్వం ఊరటనిచ్చింది. వారికి నెలకు అదనంగా రూ.100 చొప్పున పెంచుతున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. మొత్తంగా డీఏ పెంపుతో తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు అక్టోబర్ జీతం నుంచి అదనపు ప్రయోజనం లభించనుంది. గత బకాయిలను కూడా జీపీఎఫ్ ఖాతాల్లో జమ చేయడంతో ఉద్యోగులకు ఆర్థికంగా కొంత ఊరట కలగనుంది. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ శుభవార్త చెప్పింది ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు మంజూరు చేస్తూ రాష్ట్ర సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 2024 నుంచి డీఏ 33.67 శాతం నుంచి 37.31 శాతానికి పెంచింది. అలాగే జూలై 2024 నుంచి డీఏ 37.31 శాతం నుంచి 40.04 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా 2015 పే స్కేల్ ఉద్యోగులకు కూడా డీఏ 73.344 శాతం నుంచి 78.06 శాతానికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జూలై 2024 నుంచి 78.06 శాతం నుంచి 81.728 శాతానికి, 2020 పే స్కేల్ ఉద్యోగులకు డీఏ 37.31 శాతం నుంచి 40.04 శాతానికి పెంచింది.యూజీసీ, ఏఐసీటీఈ పే స్కేల్ల ఉద్యోగులకు కూడా డీఏ పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2016 పే స్కేల్ ఉద్యోగులకు డీఏ 46 శాతం నుంచి 50 శాతానికి, జూలై 2024 నుంచి డీఏ 50 శాతం నుంచి 53 శాతానికి పెంచింది. అలాగే 2006 పే స్కేల్ ఉద్యోగులకు డీఏ 230 శాతం నుంచి 239 శాతానికి, జూలై 2024 నుంచి 239 శాతం నుంచి 246 శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.పెంచిన డీఏ అక్టోబర్ 2026 జీతంతో కలిపి నవంబర్ 1న చెల్లించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. జనవరి 2024 నుంచి సెప్టెంబర్ 2026 వరకు ఉ్న డీఏ బకాయిలను 33 వాయిదాల్లో ప్రభుత్వం చెల్లించనుంది. అదే విధంగా జూలై 2024 నుంచి సెప్టెంబర్ 2026 వరకు ఉన్న డీఏ బకాయిలను 27 వాయిదాల్లో చెల్లింపులు జరుపనుంది. డీఏ బకాయిలను ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.విద్యుత్ సరఫరా చేస్తున్నాయని వెల్లడించారు. పులిచింతల జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ఇప్పటివరకు జరిగిన ఉత్పత్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూనిట్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను తిలకించారు. అనంతరం మీడియాతో భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జలవిద్యుత్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రాజెక్టుల యంత్రాలు, యూనిట్లు పూర్తి సామర్థ్యంతో పనిచేసే స్థితిలోనే ఉన్నాయని చెప్పారు. అవసరమైన స్థాయిలో నీటి లభ్యత లేకపోవడం వల్లే జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గిందన్నారు. వర్షాభావ పరిస్థితులు, ఎండల తీవ్రత పెరగడం ఇందుకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు.

కేబినెట్ కీలక నిర్ణయం.. 12 అజెండా అంశాలకు ఆమోదం

గొప్ప దార్శనికతతో మోదీ దేశానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని మంత్రివర్గం ప్రశంసించింది.తన దార్శనికత, స్పష్టమైన లక్ష్యాలు, సమర్థవంతమైన పాలనతో భారత్‌ను ప్రపంచపటంలో అత్యున్నత స్థానంలో నిలిపారని తీర్మానంలో పేర్కొంది. మౌలిక సదుపాయాలు, సాంకేతికత, సంక్షేమం, పారిశ్రామిక రంగాల్లో దేశాన్ని అభ్యుదయ పథంలో నడిపిస్తున్నారని మంత్రివర్గం స్పష్టం చేసింది. సృజనాత్మకతకు, నూతన ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తూ పారదర్శకమైన, వేగవంతమైన పాలన అందిస్తున్నారని అభిప్రాయపడింది. సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వాములుగా చేస్తూ దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపు నడిపిస్తున్నారని కొనియాడింది .అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రధాని మోదీ దేశానికి స్థిరమైన, పటిష్ఠమైన నాయకత్వాన్ని అందిస్తున్నారని కేబినెట్ వెల్లడించింది. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూనే, దేశ ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చి అంతర్జాతీయ వేదికలపై భారత్ గౌరవాన్ని ఇనుమడింపజేశారని ప్రశంసించింది. వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా ప్రపంచ దేశాలతో దౌత్య సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కృషి అనిర్వచనీయమని అభిప్రాయపడింది.ఆధునిక, సాంకేతిక, స్వయం సమృద్ధి కలిగిన నవభారత నిర్మాణానికి ప్రధాని మోదీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు తీర్మానం తెలిపింది. మోదీ దార్శనికత, రాజనీతిజ్ఞతతో భారత ప్రగతికి పటిష్ఠమైన పునాదులు పడ్డాయని ఏపీ మంత్రివర్గం అభిప్రాయపడింది. 21వ శతాబ్దం ప్రధాని మోదీ నాయకత్వానిదేనని, దేశసేవలో ఆయన మరిన్ని మైలురాళ్లను అధిగమించాలని ఆకాంక్షిస్తూ కేబినెట్ తన తీర్మానంలో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం ఈరోజు (బుధవారం) సచివాలయంలో జరిగింది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలను ఆమోదించారు. 12 అజెండా అంశాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ అజెండా పూర్తి అయినా వెంటనే ఇతర అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలుపుతూ ఏపీ మంత్రి మండలి తీర్మానం ప్రవేశపెట్టింది. మోదీ పరిపాలనను ప్రశంసిస్తూ సీఎం, మంత్రులు మాట్లాడారు.మోదీ పరిపాలనను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు ప్రశంసించారు. ఆయనను అభినందిస్తూ చేసిన రెండు పేజీల తీర్మానాన్ని చదివి మంత్రి నారా లోకేశ్ వినిపించారు. సీఎంగా, ప్రధానిగా 25 ఏళ్లు పనిచేసి ప్రజలను మెప్పించడం సామాన్యమైన విషయం కాదని సీఎం చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. మనం కూడా 25 ఏళ్లు వరుసగా పాలనలో ఉండలేకపోయామని ప్రస్తావించారు. కొంతమంది సీఎంగా 25 ఏళ్లు పనిచేసిన సంస్కరణలు తీసుకురాలేకపోయారని చెప్పుకొచ్చారు. కానీ జనాన్ని మెప్పించి పరిపాలన చేయడమే గాకుండా సంస్కరణలు కూడా చేసి జనాన్ని మోదీ ఒప్పించారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఆసియా క్రీడల్లో పతకాలు సాధించి విజేతలుగా నిలిచిన ఏపీ క్రీడాకారులు కలిశారు. ఈ సందర్భంగా ఆసియా క్రీడల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు సీఎం అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ వేదికలపై ఏపీ ఖ్యాతిని నిలిపారంటూ క్రీడాకారులను ప్రశంసించారు. ఈరోజు(బుధవారం) రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబును ఆసియా క్రీడల విజేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. క్రీడాకారులు సాధించిన పతకాలు, అత్యుత్తమ ప్రదర్శనను ముఖ్యమంత్రి కొనియాడారు.రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని సీఎం ఆకాంక్షించారు. జ్యోతిసురేఖ, చరణి, గణేష్ మణిరత్నం, ధీరజ్ బొమ్మదేవరతో సీఎం సమావేశమయ్యారు. 3 క్రీడాంశాల్లో ఏపీ క్రీడాకారులకు 8 పతకాలు సాధించినట్లు చంద్రబాబుకు శాప్ ఎండీ భరణి వివరించారు. 3 స్వర్ణాలు, 2 రజతాలు, 3 కాంస్య పతకాలు ఏపీ క్రీడాకారులు సాధించారన్నారు. మరింత మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సాహం అందిస్తామని.. క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

ప్రధాని మోదీ పాలనా సంస్కరణలను స్ఫూర్తిగా తీసుకుంటాం: మంత్రి కొలుసు పార్థసారథి

ప్రభుత్వాధిపతిగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని మోదీకి అభినందనలు తెలుపుతూ ఏపీ కేబినెట్ ప్రత్యేక తీర్మానం ఆమోదించిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ప్రధాని మోదీ పాలనా సంస్కరణలు, కట్టుబాట్లను స్ఫూర్తిగా తీసుకుని ఆయా జిల్లాల అభివృద్ధికి కృషి చేయాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారని అన్నారు.

సీఎం చంద్రబాబుతో మంత్రి నారాయణ భేటీ..

మరోవైపు.. కేబినెట్ భేటీ తర్వాత సీఎం చంద్రబాబుతో మంత్రి నారాయణ సమావేశమయ్యారు. రాజధానిలో కేటగిరి -4, ఎండోమెంట్ భూముల అంశంపై సీఎంతో చర్చించారు. న్యాయపరమైన అంశాలను చర్చించిన తర్వాత మరోసారి తన దృష్టికి తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు.సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం దాదాపు 3 గంటల పాటు కొనసాగింది. ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, విద్య, వైద్యం, సంక్షేమ రంగాలకు సంబంధించి మొత్తం 12 కీలక ఎజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.బాపట్ల జిల్లా రేపల్లెలోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను రూ.58.42 కోట్ల అంచనా వ్యయంతో 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే ఆసుపత్రి నిర్వహణ కోసం అదనంగా 66 పోస్టులను మంజూరు చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా ఉద్యానవన శాఖను మరింత పటిష్టం చేసేందుకు రూ.20.62 కోట్ల వ్యయంతో హార్టికల్చర్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ప్రాజెక్టును అమలు చేయనున్నారు.

రాయలసీమకు ఏం చేశారు రూ.24,000 కోట్లు ఎక్కడ?

ప్రభుత్వ మాటలకు, క్షేత్రస్థాయి వాస్తవాలకు పొంతన లేదన్నారు."రాయలసీమపై ప్రేమ ఉందని చెబుతారు. కానీ ఈ ప్రాంతానికి ఏం చేశారు? రూ.24,000 కోట్లతో ప్రాజెక్టులు చేపట్టామని అంటున్నారు. అవి ఎక్కడున్నాయో ప్రజలకు చూపించండి" అని రోజా సవాల్ విసిరారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరవు, చంద్రబాబు కవలలని, ప్రస్తుత పాలనలో నీటి కొరత మరింత తీవ్రమైందని ఆమె వ్యాఖ్యానించారు.వైఎస్ రాజశేఖర రెడ్డి, జగన్ హయాంలో చేపట్టిన సాగునీటి, వ్యవసాయ చర్యల నుంచి ప్రభుత్వం పాఠాలు నేర్చుకోవాలని రోజా సూచించారు. 'రైజింగ్ రాయలసీమ' అంటూ నినాదాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, కొత్తగా ఎన్ని ఎకరాలకు సాగునీరు అందించారో అధికారిక లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పోటీ పడుతున్నారని ఆమె ఆరోపించారు.రాయలసీమ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కూటమి ప్రభుత్వం చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయిలో పరిస్థితులకు పొంతన లేదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనపై చంద్రబాబు ఇప్పటిదాకా ఎందుకు స్పందించలేదని ఆమె నిలదీశారు. అబద్ధాల విషయంలో చంద్రబాబు, పవన్ పోటీ పడుతున్నారని అన్నారామె.బుధవారం నగరిలో రాయలసీమపై చంద్రబాబు ప్రదర్శిస్తున్న కపటప్రేమను ఆమె బయటపెట్టారు. "రాయలసీమపై ప్రేమ ఉందని చెబుతున్న మీరు.. ఈ ప్రాంతానికి ఏం చేశారో చెప్పాలి. రూ.24 వేల కోట్ల ప్రాజెక్టులు పెట్టామని అంటున్నారు.. అవి ఎక్కడున్నాయో ప్రజలకు చూపించండి" అని నిలదీశారు. నిజంగా అంత చిత్తశుద్ధి ఉంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మిస్తామని ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొంటున్నాయని రోజా అన్నారు. "కరువు, చంద్రబాబు కవల పిల్లలు" అంటూ విమర్శించారు. గతంలో వైఎస్సార్, వైఎస్ జగన్ పాలనలో సాగునీరు, వ్యవసాయంపై తీసుకున్న చర్యలను చూసి చంద్రబాబు పాలన ఎలా చేయాలో నేర్చుకోవాలని వ్యాఖ్యానించారు. కొత్తగా ఎన్ని ఎకరాలకు సాగునీరు అందించారో దమ్ముంటే రికార్డులు బయటపెట్టాలని సవాల్ చేశారు. 'రైజింగ్ రాయలసీమ' పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కళ్లార్పకుండా అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబుతో ఎవరూ పోటీ పడలేరని రోజా వ్యాఖ్యానించారు.అమరావతి ప్రాంతంలో వరదల నేపథ్యంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపైనా రోజా విమర్శలు చేశారు. వేల కోట్ల రూపాయలను అమరావతి వరదల్లో, బురదలో చంద్రబాబు పారబోస్తున్నారని అన్నారు. అదే సమయంలో రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని అన్నారు. కుప్పానికి, పిఠాపురానికి కూడా నీళ్లు ఇవ్వలేని వారు రాయలసీమ అభివృద్ధి గురించి పెద్ద మాటలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు వాస్తవాలు చెప్పకుండా మభ్యపెట్టడం అంత సులభం కాదని, ఎన్నికల్లో ఈ విషయాలను ప్రజలు గమనిస్తారని వ్యాఖ్యానించారు.అధికారంలో వచ్చి 27 నెలలు పూర్తైన ఇంకా డ్రామాలు ఆడుతూనే ఉన్నారు. అబద్ధాలు ఆడడంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు పోటీ పడుతున్నారు. జగన్ హయాంలోనే వాటర్‌గ్రిడ్ ?ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగింది. మూడేళ్లు అవుతున్నా పనులు చేయకుండా క్రెడిట్‌చోరీ చేస్తున్నారు.

రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సీఎం, డిప్యూటీ సీఎం ధ్యేయం

లక్ష్యాన్ని చేరుకోవాలంటే కడియం నర్సరీ రైతులతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి రైతు భాగస్వామ్యం, సహకారం ఎంతో అవసరమన్నారు. తూర్పుగోదావరి జిల్లా కడియపులంకలో బుధవారం సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చేపట్టనున్న భారీ స్థాయి మొక్కల పెంపకం, సేకరణ కార్యక్రమాలపై నర్సరీ రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ "2026--27 ఆర్థిక సంవత్సరంలో సుమారు 10 కోట్ల మొక్కలను నర్సరీల్లో సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 500 నుంచి 1,000 నర్సరీల వరకు అవసరమవుతాయి. ప్రభుత్వం కొన్ని నర్సరీలను ఏర్పాటు చేస్తున్నప్పటికీ, ఇంత భారీ స్థాయిలో మొక్కలను అందుబాటులోకి తీసుకురావాలంటే కడియంతో పాటు రాష్ట్రంలోని నర్సరీ రైతులందరి భాగస్వామ్యం అత్యంత కీలకం. రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంపునకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది. పట్టణాలు, రహదారులు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలతోపాటు ప్రభుత్వ శాఖల పరిధిలోని ఖాళీ స్థలాలను గుర్తించి విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతున్నాం. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ భూములు, పట్టణాల్లోని ఓపెన్ స్పేస్‌లను సైతం హరిత ప్రాంతాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

రైతులకు నష్టం లేకుండా మొక్కల కొనుగోలు

భారీ స్థాయిలో మొక్కల సేకరణలో భాగంగా నర్సరీ రైతులకు కూడా మేలు జరిగేలా చర్యలు తీసుకుంటాం. అధిక ధరలు విధించకుండా, అదే సమయంలో నర్సరీ రైతులకు నష్టం కలగకుండా మొక్కలను అందించేందుకు సహకరించాలి. ప్రభుత్వం చేపట్టే హరిత కార్యక్రమాల్లో నర్సరీ రైతులను భాగస్వాములను చేయడం ద్వారా వారికి స్థిరమైన మార్కెట్ అవకాశాలు కల్పిస్తాం.

పచ్చదనంతో సస్యశ్యామలం చేయడమే లక్ష్యం

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం తగ్గుతున్న పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణకు పచ్చదనం పెంపు మరింత కీలకమైంది. ఏపీ గ్రీన్ నిర్దేశించిన లక్ష్యాలను సమిష్టి కృషితో సాధించగలిగితే ఆంధ్రప్రదేశ్‌ను పచ్చదనంతో సస్యశ్యామలమైన రాష్ట్రంగా తీర్చిదిద్దవచ్చు"న్నారు. అనంతరం కడియం నర్సరీ రైతులు మాట్లాడుతూ... రాష్ట్ర హరిత కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

మహా పుష్కర నగరవనాన్ని సందర్శించిన శ్రీ నాగబాబు గారు

కడియపులంక పర్యటనకు ముందు శ్రీ నాగబాబు గారు రాజమహేంద్రవరంలోని గోదావరి మహాపుష్కర నగరవనాన్ని సందర్శించారు. నగరవనంలో కలియ తిరిగి అక్కడి పచ్చదనం, మొక్కల పెంపకం, వన సంరక్షణ చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా నగరవనంలో రుద్రాక్ష మొక్కలతోపాటు అత్యంత అరుదైన అండమాన్ పడాక్ మొక్కలను స్వయంగా నాటారు.

పలు నర్సరీలను పరిశీలించిన శ్రీ నాగబాబు గారు

కడియపులంకలోని శ్రీ సత్యదేవ నర్సరీతో పాటు పలు నర్సరీలను శ్రీ నాగబాబు గారు పరిశీలించారు. నర్సరీల్లో అందుబాటులో ఉన్న వివిధ రకాల మొక్కలు, వాటి నాణ్యత, ధరలను తెలుసుకున్నారు. నర్సరీల నిర్వాహకులతో మాట్లాడి మొక్కల ఉత్పత్తి, సరఫరా, డిమాండ్, ధరలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతుల కోరిక మేరకు అరుదైన బ్లాక్ వేప మొక్కను నాటారు. అనంతరం ఒకటి నుంచి మూడు సంవత్సరాల వయసు కలిగిన స్థానిక మొక్కలను పరిశీలించి, వాటి పెరుగుదల, నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే మలేషియా గ్రీన్ కొబ్బరి బొండాన్ని రుచి చూశారు.

కరోనా, ఎల్‌నినో కంటే కాంగ్రెస్ డేంజర్

విద్యుత్ బిల్లుల పెంపుతో పిడుగు వేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభా పక్షం డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రూ అప్ చార్జీల పేరిట రూ.5,420 కోట్లు ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేయాలనే దుర్మార్గ నిర్ణయం తీసుకుందని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. ప్రజలపై రూ.5 వేల కోట్ల భారాన్ని మోపాలనే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తమను ఆదేశించారన్నారు.'విద్యుత్ ఛార్జీల పెంపుదలపై ఉద్యమించిన వారిపై నాటి చంద్రబాబు ప్రభుత్వం కాల్పులు జరిపిన ఘటనకు 26 ఏళ్లు నిండాయి. ఈ కాల్పుల ఘటన నేపథ్యంలో తెలంగాణ కరెంటు కష్టాలకు చరమగీతం పాడేందుకు ప్రత్యేక రాష్ట్రమే పరిష్కారమని కేసీఆర్ తన పదవులకు రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. తెలంగాణ వస్తే అంధకారం అలుముకుంటుందనే విమర్శలు, అనుమానాలను పటాపంచలు చేస్తూ కేసీఆర్ రాష్ట్రంలో విద్యుత్ వెలుగులు నింపారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో రేవంత్ తుగ్లక్ పాలనలో విద్యుత్ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతుంది.కాంగ్రెస్ తన తప్పిదాలతో విద్యుత్ సంస్థలను అప్పుల ఊబిలోకి నెట్టి ప్రజలపై భారాన్ని వేస్తోంది'అని హరీశ్‌రావు మండిపడ్డారు. 'పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.12,718.40 కోట్లు ట్రూ అప్ చార్జీలు విధించాలని ఈఆర్సీ కోరినా కేసీఆర్ ప్రజలపై భారం మోపేందుకు కేసీఆర్ అనుమతించలేదు. రూ.91 వేల కోట్లతో కేసీఆర్ ప్రభుత్వం జెన్‌కో, ట్రాన్స్‌కో సహా మౌలిక వసతులను బలోపేతం చేశారు. అన్ని రంగాలకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా అయ్యేలా రాష్ట్రాన్ని 'పవర్ ఫుల్'గా తీర్చిదిద్దారు. కానీ రేవంత్ ప్రభుత్వం గడిచిన మూడేళ్లలో విద్యుత్ రంగంలో కొత్త పనులేవీ చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటుకు కరోనా సోకినట్లుగా విద్యుత్ రంగం పరిస్థితి తయారైంది.కరోనా, ఎల్‌నినో కంటే కాంగ్రెస్ పాలన డేంజర్ అన్నట్లుగా పరిస్థితి తయారైంది. అవకాశమున్నా ప్రభుత్వం నీళ్లను లిఫ్ట్ చేయకుండా, బొగ్గు ఉన్నా కరెంటును ఉత్పత్తి చేయకుండా పాలన వైఫల్యాన్ని కప్పి పుచ్చుకునేందుకు కుంటిసాకులు చెప్తోంది. సింగరేణి బొగ్గు సంస్థ ఉండి కూడా సింగరేణి థర్మల్ ప్లాంటుకు బొగ్గు సరఫరా చేయలేని పరిస్థితి నెలకొంది. రూ. 1,600 కోట్ల విలువ చేసే 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు మాయం అయ్యాయని, అదో పెద్ద కుంభకోణం అని మేం ముందు నుంచే హెచ్చరించాం'అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు.'ట్రాన్స్‌కో, జెన్‌కో, సింగరేణి, డిస్కమ్‌ల ప్రైవేటీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే రేవంత్ ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణను అడ్డుకోవాలి. ట్రూ అప్ చార్జీల నిర్ణయం వెనక్కి తీసుకోకుంటే మరో ప్రజా పోరాటానికి బీఆర్ఎస్ సిద్ధం'అని హరీశ్‌రావు హెచ్చరించారు.

అనంత సూర్య తెలుగువార

గురువారం 08 అక్టోబర్ 2026

అణగారిన వర్గాల హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ ధర్నా

యాడికి, అక్టోబర్ 7 అనంత సూర్య : వేములపాడు గ్రామానికి చెందిన బుచ్చిగాళ్ల సుంకన్న మాదిగకు పొలం 1974లో పట్టాదారు పాసుపుస్తకం సాగు డిపట్టా ఇచ్చిన భూమిని తహసిల్దార్ తమ సామాజిక వర్గానికి చెందిన వారి పేరు ఆరఎచ్‌లో ఉందని, 54 సంవత్సరాలు హక్కు కలిగిన మాదిగల భూమిని తన సామాజిక వర్గానికి ధారాదత్తం చేయాలని చూస్తున్న యాడికి తహసిల్దార్ వైఖరికి నశించాలంటూ బుధవారం యాడికి మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట బాధిత కుటుంబంతో బాధ్యత నిరసన చేపట్టారు. ఈ దీక్ష సంబంధించి రెవెన్యూ ఉన్నతాధికారులు తహసిల్దార్ ప్రతాప్‌రెడ్డిని సమస్యపై పరిష్కార వివరణ అడగగా.. వీళ్లు అడుగుతున్న సర్వే నెంబర్లు మూడని, వాటిలో ఒకటి 150, రెండవది 139, మూడవది 140.. ఈ సర్వే నెంబర్లకి ఆర్‌హెచ్‌లో పేర్లు ఉన్నాయని, రకరకాలుగా పేర్లు ఎక్కాయని, 140 సర్వే నెంబర్లు మిగులు భూములు ఎవరివి ఎక్కలేదని, అలాగే ఉన్నాయన్నారు. వారి అర్జీలు కూడా ఎస్సీ ఎస్టీ కమిషన్‌కి పంపించామన్నారు. 139 సర్వేనెంబర్‌కి సంబంధించి ఆరఓలు ఫైల్ చేశారని, అసైన్మెంట్ జరిగిందని, రికార్డ్ తనతో లేదని, ఈ మూడు సర్వే నెంబర్లు ఉన్నత



అధికారుల దృష్టిలో పెట్టామన్నారు. కోర్టు ఆదేశాల మేరకు తప్పకుండా చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాము తప్పక చర్యలు తీసుకుంటామని, డైగ్లాడ్ రిజిష్టర్‌ను తహసిల్దార్ చూపించారు. కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కన్వీనర్ దేవరాజు మాదిగ, యాడికి మండల ఇంచార్జి ఎంపీ పుల్లయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాతకుట్ల బాలు మాదిగ, గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసులు మాదిగ, ఉపాధ్యక్షుడు నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నరసింహులు మాదిగ, సూర్యుడు మాదిగ, రామాంజనేయులు మాదిగ, చిన్న రాముడు మాదిగ, తాడపత్రి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ మాదిగ, రామకృష్ణ మాదిగ, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అప్పుడు ఒక్కఛాన్స్ అని అధికారంలోకి వచ్చింది..

అనంతపురం, అక్టోబర్ 7 అనంత సూర్య : గతంలో ఒక్క ఛాన్స్ అంటూ వైసీపీ అధికారంలోకి వచ్చి వ్యవస్థలను నాశనం చేసిందని.. అలాంటి పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్క స్థానం కూడా రాకూడదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆమె నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రధానంగా చర్చించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో మరింత క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు. నాయకులంతా విభేదాలు పక్కనబెట్టి కలిసికట్టుగా పనిచేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే మన లక్ష్యం కావాలని స్పష్టం చేశారు. అన్ని స్థానాల్లో మన కూటమి జెండా ఎగిరేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు : ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎక్కడా నిర్లక్ష్యం వహించవద్దని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని





వివిధ గ్రామాల నుండి ప్రజలు తమ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. ముఖ్యంగా రెవెన్యూ, విద్యుత్, తాగునీరు, గ్రామాల్లోని మౌలిక వసతులకు సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొస్తూ అర్జీలు సమర్పించారు. ప్రజల ఇబ్బందులను తెలుసుకుంటూ కొన్నింటికి తక్షణమే పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎక్కడా రాజీ పడకూడదని, అర్జీ అందిన వెంటనే సానుకూలంగా స్పందించి పరిష్కారం చూపాలని ఆదేశించారు. విధుల్లో ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు.

పాఠశాల కమిటీలకు శుభాకాంక్షలు : ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎంపికైన నూతన కమిటీకు ఎమ్మెల్యే పరిటాల సునీత శుభాకాంక్షలు తెలియజేశారు. చైర్మన్‌గా ఎన్నికైన మందల బొమ్మయ్య, వైస్ ఛైర్మన్ జి.లక్ష్మి, అలాగే ఆత్మకూరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కళాశాల, పాఠశాల కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన మజ్జిగ లత, వైస్ చైర్మన్ మంజులలు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శాలువాలు కప్పి, మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఆయన తీసుకొచ్చిన సంస్కరణలకు అనుగుణంగా నూతన కమిటీలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తుల సహకారంతో ముందుకెళ్లాలన్నారు.

స్థానిక పోరుకు పక్కా ప్రణాళిక...పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ జగదీష్ జూమ్ కాన్ఫరెన్స్

అనంతపురం క్రైమ్ ప్రతినిధి, అక్టోబర్ 7 అనంత సూర్య: రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ జగదీష్ బుధవారం జిల్లాలోని పోలీస్ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రేపు రాష్ట్ర ఎన్నికల కమీషన్ నిర్వహించనున్న కీలక సమావేశం నేపథ్యంలో జిల్లాలోని ఎస్సైలు, సీఐలు, డీఎస్పీలకు ఆయన పలు మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గ్రామాలు, పట్టణాల్లో అనవసర ఘర్షణలు, వర్గ విభేదాలు, చిన్నపాటి వివాదాలు పెద్ద సమస్యలుగా మారకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలు, వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. నేరం జరిగిన తర్వాత స్పందించడం కంటే, నేరమే జరగకుండా ముందస్తుగా నివారించడమే పోలీసుల ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు,'పల్లె






నిద్ర'తో ప్రజలకు చేరువగా.. గ్రామాల్లో శాంతిభద్రతల పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు అధికారులు 'పల్లె నిద్ర' కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో రాత్రి బస చేయాలని ఎస్పీ సూచించారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని, తద్వారా శాంతిభద్రతల సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టవచ్చని పేర్కొన్నారు,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా సమస్యాత్మక గ్రామాలు, ప్రాంతాలను ముందస్తుగా గుర్తించి ప్రత్యేక నిఘా ఉంచాలని, ఎలాంటి గొడవలు, అల్లర్లకు తావులేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ పడకుండా, ఎన్నికలు నిష్పాక్షికంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా సన్నద్ధంగా ఉండాలని సూచించారు. రేపటి రాష్ట్ర ఎన్నికల కమీషన్ కాన్ఫరెన్స్ మార్గదర్శకాలను ప్రాతిపదికగా తీసుకుని జిల్లాలో పక్కా కార్యాచరణ రూపొందించనున్నట్లు వెల్లడించారు.

జిల్లా వ్యాప్తంగా కొనసాగుతోన్న "ఆపరేషన్ నైట్ సేఫ్టీ"

అనంతపురం క్రైమ్ ప్రతినిధి, అక్టోబర్ 7 అనంత సూర్య: జిల్లాలో నేరాల నియంత్రణ, రాత్రి వేళల్లో ప్రజల భద్రతను పటిష్టం చేయడం, శాంతి భద్రతలను పరిరక్షించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం " ఆపరేషన్ నైట్ సేఫ్టీ " కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలు మేరకు ఈ తనిఖీలు జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి నిర్వహించారు. ఆపరేషన్ నైట్ సేఫ్టీలోని సస్పెన్స్ తనిఖీలు ఢ నాకాబంధీ : జిల్లాలోని అన్ని ప్రధాన జంక్షన్లు, అంతర్రాష్ట్ర అంతర్జిల్లా సరిహద్దులు, సమస్యాత్మక ప్రాంతాలలో వాహనాలను తనిఖీ చేశారు. రాత్రి వేళ ఫుట్ పెట్రోలింగ్ చేపట్టి ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించారు. అనుమానితుల తనిఖీ: రాత్రి వేళల్లో అకారణంగా తిరుగుతున్న అనుమానితులను, పాత నేరస్తులను అదుపులోకి



తీసుకుని విచారించారు. మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై చర్యలు: రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు,రాత్రిపూట ప్రయాణికులకు భద్రత: బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల నిర్మానుష్య ప్రాంతాల గుండా ప్రయాణించే వారికి రక్షణ కల్పిస్తూ పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. అంతేకాకుండా... ఏటిఎం సెంటర్లు, బ్యాంకుల వద్ద భద్రతను పర్యవేక్షించారు. ప్రజలకు విజ్ఞప్తి : "జిల్లాలో ప్రజల ప్రాణ, ఆస్తుల భద్రతే మొదటి ప్రాధాన్యత. నేరాల అదుపునకు ఇటువంటి 'ఆపరేషన్ నైట్ సేఫ్టీ' తనిఖీలు ఇకపై కూడా నిరంతరం కొనసాగుతాయి. రాత్రి వేళల్లో అకారణంగా బయట తిరుగుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనిస్తే వెంటనే డయల్ 100/112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు."

న్యూఢిల్లీ చేరుకున్న

సీఎం చంద్రబాబుకు ఎంపీ అంబికా స్వాగతం



అనంతపురం, అక్టోబర్ 07 అనంత సూర్య : ఢిల్లీ పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సహచర ఎంపీలతో కలిసి ఢిల్లీ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ కానున్నారు. సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక అభివృద్ధి అంశాలు, మౌలిక వసతుల ప్రాజెక్టులు, నదుల అనుసంధానం, గోదావరి వరద జలాల సద్వినియోగం తదితర అంశాలపై కేంద్రంతో చర్చించనున్నారు.

ఉపాధ్యాయులకు జారీ చేసిన నోటీసులు ఉపసంహరించుకోవాలి



అనంతపురం, అక్టోబర్ 07 అనంత సూర్య : జిల్లాలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏడి మున్నీర్ ఖాన్‌కు వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా ఎసఎంసీ ఎన్నికల విధుల్లో నిమగ్నమైన ఉపాధ్యాయులకు జారీ చేసిన 161 ఉపాధ్యాయుల ఎండీఎం ఫీడ్ బ్యాక్ నోటీసులను రద్దు చేయాలని, వేసవి సెలవులు శిక్షణ తీసుకున్న అర్హత కలిగిన ఉపాధ్యాయులకు ఈఎల్‌లు మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను పరిష్కరించాలని, అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న వారికి ఎఫఏసీ అలవెన్స్ ప్రొసీడింగ్స్ జారీ చేయాలని కోరారు. అలాగే యాప్‌లు, సర్వేలు తదితర బోధనేతర పనుల భారాన్ని తగ్గించి బోధనకు ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రవీంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటయ్య, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యులు సాకే భాస్కర్, జిల్లా అదనపు కార్యదర్శి పోతులయ్య, రాష్ట్ర కౌన్సిలర్ ఆంజనేయులు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బహేశ్వర, నాగరాజు, జిల్లా కార్యదర్శి ఫక్రుద్దీన్, కంబదూరు మండల అధ్యక్షులు మంగళకుంట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


12 ఏళ్లుగా పరారీలో ఉన్న నిందితుడి అరెస్ట్

తిరుపతి,అక్టోబర్ 7(అనంత సూర్య): తిరుమలలో 2012లో నమోదైన దొంగతనం కేసులో 12 ఏళ్లుగా పరారీలో ఉన్న నిందితుడిని సీసీఎస్, తిరుమల పోలీసులు నాన్-బెయిలబుల్ వారెంట్ (ఎన్‌బీడబ్ల్యూ)పై అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. బోరబండ, హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ ఇబ్రహీం (24), తండ్రి సయ్యద్ ముస్తఫా ఈ కేసులో నిందితుడిగా ఉన్నాడు. కోర్టు వాయిదాలకు హాజరుకాకపోవడంతో 2024లో తిరుపతి ×× అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పాత కేసులు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అరెస్ట్ వారెంట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్ ఆదేశించారు. ఈ మేరకు సీసీఎస్, తిరుమల పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు.హైదరాబాద్‌లోని బోరబండలో నిందితుడి ఆచూకీ గుర్తించి అదుపులోకి తీసుకున్న పోలీసులు, అనంతరం తిరుమలకు తరలించి ఎన్‌బీడబ్ల్యూ అమలు చేశారు. నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరిచారు.నిందితుడి అరెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన సీసీఎస్, తిరుమల పోలీసు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పెండింగ్ వారెంట్ల అమలులో ఇదే విధమైన సమర్థవంతమైన చర్యలు కొనసాగించాలని సూచించారు.



నిర్దేశిత ప్రదేశంలోనే ధర్నాలు నిర్వహించాలి ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

చిత్తూరు,అక్టోబర్ 7 (అనంత సూర్య):చిత్తూరు పట్టణంలో ధర్నాలు, నిరసనలు, ఇతర ఆందోళన కార్యక్రమాలను పోలీసు శాఖ నిర్దేశించిన ప్రదేశంలోనే నిర్వహించాలని చిత్తూరు సబ్-డివిజన్ డీఎస్పీ జె. వెంకటనారాయణ తెలిపారు.



జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు శాంతిభద్రతలు, ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.గంగినేని చెరువు వద్ద అమ్మవారి ఆలయం పక్కన పోలీసు శాఖ నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఎలాంటి ధర్నాలు, నిరసనలు, ఆందోళన కార్యక్రమాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు.డీఎస్పీ జె. వెంకటనారాయణ, చిత్తూరు 1 టౌన్ సీఐ చిన్నపెద్దయ్య, చిత్తూరు 2 టౌన్ సీఐ మహమ్మద్ హుషం, మున్సిపల్ సిబ్బందితో కలిసి గంగినేని చెరువు వద్ద నిర్దేశించిన ధర్నా ప్రదేశాన్ని పరిశీలించారు.ప్రజలు, వాహనదారులకు అసౌకర్యం కలిగించడం, ట్రాఫిక్‌కు అంతరాయం కల్పించడం, ప్రభుత్వ కార్యాలయాల సాధారణ కార్యకలాపాలకు ఆటంకం కలిగించడం అనుమతించబడదని డీఎస్పీ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి అనుమతి లేని ప్రాంతాల్లో ఆందోళనలు నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

- బిల్లులు లేకుండానే భారీ లావాదేవీలు జరుగుతున్న వైనం ?
- సెకండ్ హ్యాండ్ మొబైల్‌కు జీఎస్టీ బిల్లు అవసరం లేదంటున్న కొందరు వ్యాపారులు ?
- రూ.56 వేల లావాదేవీపై వివాదం.. రికార్డులు పరిశీలిస్తేనే వాస్తవం
- 1, 2వ జీఎస్టీ సర్కిళ్ల పర్యవేక్షణ లోపమే కారణమా ?



'అనంత'లో మొబైల్ వ్యాపారంపై జీఎస్టీ ఆరోపణలు !

అనంతపురం, అక్టోబర్ 7

అనంత సూర్య :

అనంతపురం నగరంలోని పాత మొబైల్ ఫోన్లు, మొబైల్ యాక్సెసరీస్ వ్యాపారాలపై జీఎస్టీ నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన ఆరోపణలు తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. నగరంలోని పలు దుకాణాల్లో పెద్ద మొత్తంలో వ్యాపారం జరుగుతున్నప్పటికీ, ప్రతి లావాదేవీకి సరైన జీఎస్టీ బిల్లు ఇవ్వడం లేదని వినియోగదారులు, సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. వినియోగదారులు బిల్లు అడిగినప్పుడు మాత్రమే బిల్లు ఇస్తున్నారని, కొన్నిసార్లు అసలు లావాదేవీ విలువకు అనుగుణంగా లేని బిల్లులు ఇస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలను అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది.

సెకండ్‌హ్యాండ్ మొబైల్‌కు జీఎస్టీ బిల్లు ఉండదట :

పాత లేదా సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్లకు జీఎస్టీ బిల్లు ఇవ్వాల్సిన అవసరం లేదని కొంత మంది వ్యాపారులు వినియోగదారులకు నేరుగా చెబుతున్నారు. అయితే సెకండ్‌హ్యాండ్ వస్తువుల వ్యాపారానికి జీఎస్టీ చట్టంలో ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. వర్తించే నిబంధనలు, వ్యాపారి జీఎస్టీ రిజిస్ట్రేషన్ స్థితి, కొనుగోలు విధానం, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వినియోగం వంటి అంశాల ఆధారంగా పన్ను లెక్కింపు విధానం మారవచ్చు. కేవలం మొబైల్ ఫోన్ పాతది లేదా ఉపయోగించినదే అనే కారణంతో జీఎస్టీ నిబంధనలు పూర్తిగా వర్తించవని చెప్పడం సరైనది కాదని పలువురు మేధావులు పేర్కొంటున్నారు.

రూ.56 వేల మొబైల్ లావాదేవీపై వివాదం :

ఇటీవల అనంతపురంలో ఒక పాత మొబైల్ వ్యాపారి వద్ద జరిగినట్లు చెబుతున్న రూ.56 వేల విలువైన లావాదేవీ ఈ అంశాన్ని మరోసారి వెలుగులోకి తెచ్చింది. సామాజిక కార్యకర్త వెల్లడించిన వివరాల ప్రకారం, ఒక వినియోగదారుడు సుమారు రూ.56 వేలకు మొబైల్ కొనుగోలు చేసిన సమయంలో మొదట బిల్లు ఇవ్వలేదని ఆరోపించారు. పాత మొబైల్‌కు జీఎస్టీ బిల్లు అవసరం లేదని వ్యాపారి చెప్పినట్లు కూడా ఆరోపణలు వచ్చాయి. వినియోగదారుడు బిల్లు కోసం పట్టుబట్టడంతో అనంతరం బిల్లు ఇచ్చినట్లు సామాజిక కార్యకర్త పేర్కొన్నారు. అయితే ఆ బిల్లు అసలు లావాదేవీకి అనుగుణంగా ఉందా ? బిల్లులో పేర్కొన్న విలువ, జీఎస్టీ వివరాలు సరైనవేనా ? అనే అంశాలను సంబంధిత అధికారులు రికార్డుల ఆధారంగా పరిశీలించాల్సి ఉంది. ఈ ఘటనకు సంబంధించి వ్యాపారి వైపు వివరణ కూడా తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఆరోపణలు నిజమని తేలితే, ఇది కేవలం ఒక లావాదేవీకి సం బంధించిన సమస్యగా కాకుండా సంబంధిత వ్యాపార సంస్థ బిల్లింగ్ విధానంపై విస్తృత విచారణ చేపట్టాల్సి ఉంటుంది.

వందలాది దుకాణాలపై ఆరోపణలు :

అనంతపురం నగరం లోని పాత మొబైల్ ఫోన్లు, మొబైల్ యాక్సె సరీస్ దుకాణాల్లో వందల సంఖ్యలో లావా దేవీలు జరుగుతున్న ప్పటికీ, వాటిలో ప్రతి ఒక్కటి సక్రమంగా బిల్లింగ్ అవుతున్నాయా.. అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కొన్ని వ్యాపార సంస్థలు రోజువారీగా గణనీయ మైన మొత్తంలో వ్యాపారం చేస్తున్నప్పటికీ, తమ అసలు టర్నోవర్‌ను జీఎస్టీ రిటర్నుల్లో పూర్తిగా చూపిస్తున్నారా.. లేదా అన్నది అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. స్టాక్ రిజిస్టర్లు, కొనుగోలు బిల్లులు, విక్రయ ఇన్వాయిసులు, బ్యాంకు లావాదేవీలు, డిజిటల్ చెల్లింపులు, జీఎస్టీ రిటర్నులు వంటి వివరా లను సమగ్రంగా పరిశీలిస్తే వాస్తవ పరిస్థితి వెలుగు లోకి వచ్చే అవకాశం ఉం టుందని పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.


రాజస్థాన్‌కు చెందిన వ్యాపారులపై కూడా ఆరోపణలు :

ఈ రంగంలో రాజస్థాన్‌కు చెందిన పలువురు వ్యాపారులు గణనీయంగా ఉన్నారన్న చర్చ స్థానికంగా జరుగుతోంది. అయితే వారు పన్ను ఉల్లంఘన చేసి ఉంటే దానిని వ్యక్తిగత వ్యాపార సంస్థల చర్యల ఆధారంగా మాత్రమే పరిశీలించాల్సి ఉంటుంది. అధికారులు వ్యాపారుల జీఎస్టీ రిజిస్ట్రేషన్, బిల్లింగ్ విధానం, టర్నోవర్, పన్ను చెల్లింపులను ఆధారంగా చేసుకుని విచారణ జరపాలని పలువురు కోరుతున్నారు.

1వ, 2వ జీఎస్టీ సర్కిళ్లపై ప్రశ్నలు :

ఈ ఆరోపణల నేపథ్యంలో అనంతపురంలోని సంబంధిత 1వ, 2వ జీఎస్టీ సర్కిళ్ల పర్యవేక్షణపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నగరంలోని పలు దుకాణాల్లో బిల్లులు ఇవ్వడం లేదని వినియోగదారుల నుంచి నిరంతరం ఫిర్యాదులు వస్తున్నాయా ? వస్తే వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు ? వ్యాపార సంస్థల ప్రకటిత టర్నోవర్ వారి వాస్తవ వ్యాపార కార్యకలాపాలకు సరిపోతుందా ? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా కొంతమంది అధికారులు అక్రమాలకు సహకరిస్తున్నారనే అవినీతి ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

ప్రభుత్వానికి పన్ను ఆదాయం నష్టం ?



మొబైల్ ఫోన్లు, యాక్సెసరీస్ రంగంలో పెద్ద మొత్తంలో లావాదేవీలు జరుగుతున్న నేపథ్యంలో.. నిజమైన అమ్మకాలను తక్కువగా చూపించడం లేదా బిల్లులు జారీ చేయకపోవడం వంటి చర్యలతో ప్రభుత్వానికి పన్ను ఆదాయ నష్టం జరుగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ పన్ను పరిధిని విస్తరించడం, పన్ను ఎగవేతను అరికట్టడం, పన్ను చెల్లింపుల్లో పారదర్శకత పెంచడంపై దృష్టి సారిస్తున్న సమయంలో ఇటువంటి ఆరోపణలు రావడం గమనార్హం. రూ.56 వేల లావాదేవీపై వచ్చిన ఆరోపణ లను కూడా సంబంధిత రికార్డులు, ఇన్వాయిస్, జీఎస్టీ రిటర్నులు, చెల్లింపు ఆధారాల ద్వారా పరిశీలిస్తే వాస్తవ పరిస్థితి స్పష్టమవుతుంది. నగరంలోని మొబైల్, సెకండ్‌హ్యాండ్ మొబైల్, యాక్సెసరీస్ వ్యాపారాలపై సంబంధిత జీఎస్టీ అధికారులు నిబంధనల మేరకు సమగ్ర తనిఖీలు నిర్వహించాలని వినియోగదారులు, సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి



హిందూపురం, అనంత సూర్య: భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తాజా మార్గదర్శకాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటర్ల జాబితా సవరణ, నమోదు ప్రక్రియపై బుధవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు.హియరింగ్ అనంతరం తొలగించిన ఓట్లను పోలింగ్ స్టేషన్ వారీగా పరిశీలించి, మరణించినవారు, డబుల్ ఓట్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి వివరాలను క్షేత్రస్థాయి ఆధారాలతో నిర్ధారించాలని సూచించారు.అర్హులైన వ్యక్తుల ఓట్లు తొలగిపోయినట్లయితే నిబంధనల ప్రకారం తిరిగి నమోదు చేయించాలని తెలిపారు. 18--19 ఏళ్ల యువత, తొలిసారి ఓటర్ల నమోదును వేగవంతం చేసి, అర్హులైన వారితో ఫారం-6 ద్వారా దరఖాస్తు చేయించాలని ఆదేశించారు. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొందించాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు, తహశీల్దార్లు, ఏఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలను వేగవంతం చేయాలి



పుట్టపర్తి, అనంత సూర్య: జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును వేగవంతం చేయాలని కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ శాఖల అధికారులతో పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.పత్రికలు, దృశ్య మాధ్యమాలు, సోషల్ మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై తక్షణమే స్పందించి వాస్తవాలను పరిశీలించి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో నిరంతర తాగునీటి సరఫరా, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు, జలధార, వీబీజీ రామ్ జీ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

ఉపాధి కల్పనకు ఔషధ, సుగంధ మొక్కల బోర్డు కృషి

- మెరుగైన ఆరోగ్యానికి ఏపీఎంఏపి బోర్డు సమన్వయం
- రాష్ట్రస్థాయి కార్యశాలలో ఉన్నతాధికారుల వెల్లడి



విజయవాడ, అక్టోబర్ 07 అనంత సూర్య : సాంప్రదాయ వైద్య విధానాల ద్వారా భవిష్యత్తులో మరింత మెరుగైన ఆరోగ్యం కోసం తమ వంతు సహకరిస్తామని ఏపీ ప్రభుత్వ అటవీశాఖ సలహాదారు, విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి మల్లికార్జునరావు వెల్లడించారు. విద్యార్థులు, రైతుల ఉపాధి అవకాశాల మెరుగుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు (ఏపీఎంఏపీ) ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆవుల చంద్రశేఖర్ అధ్యక్షతన బుధవారం బోర్డు కార్యాలయంలో రాష్ట్ర స్థాయి కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మల్లికార్జునరావు, ఆయుష్ సంచాలకులు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సంయుక్త కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసిటి) చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ సురేష్ బాబు, జాతీయ ఔషధ మొక్కల బోర్డు పూర్వ సిఈవో జేఎల్ఎన్ శాస్త్రి తదితరులు మాట్లాడారు. ఏపీఎంఏపీ జాతీయసా-యిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవ-సరమైన సహకారం అందిసామని రోణంకి గోపాలకృష్ణ అన్నారు. ఔషధ మొక్కల సాగులో రైతులకు ఎదురయ్యే సమస్యల నివారణకు, మార్కెటింగ్ కు తగిన ప్రోత్సాహం కల్పిస్తామన్నారు. రైతులకు, పారిశ్రామికవేత్తలకు మధ్య బోర్డు సమన్వయం వహిస్తుందని సీఈవో ఆవుల చంద్రశేఖర్ అన్నారు. సాగు పద్ధతులపై అవగాహన, రైతులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారం, మార్కెటింగ్ విధానంలో తగిన సూచనలు ఇస్తామన్నారు. నాణ్యతా సర్టిఫికెట్ ను ఇవ్వడానికి ప్రయోగశాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఉత్తమ నాణ్యత పరీక్షల కోసం ఇతర రాష్ట్రాలకు పోకుండా ఇక్కడే అందుబాటులో ఉంటుందన్నారు. కల్తీ నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. హెచ్.పి.టి.ఎల్.సి., హెచ్.పి. ఎల్.సి., ల్యాబ్ లను కూడా త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. సమగ్ర విధానంలో ఆంధ్రప్రదేశ్ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు (ఏపీఎంఏపీ) పనితీరు చాలా బాగుందని పలువురు ప్రశంసించారు. రాష్ట్ర బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఈవో) ఆవుల చంద్రశేఖర్ సాగిస్తున్న నిరంతర కృషిని ప్రత్యేకంగా అభినందించారు. లండన్ మహానగరంలోని బ్రిటన్ పార్లమెంట్ హాల్ లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి అంతర్జాతీయ అవార్డును చంద్రశేఖర్ అందుకోవడం స్ఫూర్తిదాయకమని కితాబునిచ్చారు. కార్యాలయంలోని ప్రయోగశాల, హెర్బల్ మ్యూజియమ్, విలువ ఆధారిత సేవలు, విత్తనాల గోడౌన్, పొందుపరిచిన జాబితా, సాగుబడి విధానం, బోర్డు వెబ్ సైట్, మొక్కలకు సంక్రమించే వ్యాధులు, పరిష్కారాలను సూచించే పుస్తకాలను సమగ్రంగా పరిశీలించారు. అవసరమైన యంత్రాలు, పనిముట్లు, పచ్చదనం, పరిశుభ్రతతో పాటు బోర్డు కార్యాలయ ప్రాంగణాన్ని సుందర నందనవనంగా తీర్చిదిద్దిన అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. రాష్ట్ర బోర్డు కార్యక్రమాలను, ప్రతిపాదనలను, భవిష్యత్ ప్రణాళికలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ లోని వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ప్రత్యేక కోర్సులు ప్రవేశపెట్టడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. పలు వ్యవసాయ క్షేత్రాల్లో ఔషధ, సుగంధ మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించటం, రైతులకు విలువ ఆధారిత సేవలను అందించడాన్ని తెలుసుకుని ప్రశంసించారు. ఏపీ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు పనితీరును సీఈవో ఆవుల చంద్రశేఖర్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు. ఆరోగ్యకర సమాజ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేషకృషి సాగిస్తున్నాయన్నారు. వనాల్లోని అమూల్యమైన ఔషధ మొక్కల సంపదను కాపాడేందుకు అధికారులు, రైతులు సమిష్టికృషి సాగించాలని వారు పిలుపునిచ్చారు. ఔషధ మొక్కల సాగు, సంప్రదాయ పంటలు పండించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు కూడా తగిన శిక్షణ నిస్తున్నామన్నారు. నర్సరీల అభివృద్ధి నైపుణ్యాలను ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలన్నారు. దాదాపు 22 రకాల మొక్కల ప్రాధాన్యతను ప్రయోగశాల పరిశోధనల ద్వారా గుర్తించి, క్యూఆర్ కోడ్ తో సహా అందుబాటులోకి తెచ్చామన్నారు. తులసి ఆకుల ప్రాధాన్యతను వివరిస్తూ ప్రోటీన్ గా, శరీరకణాల అభివృద్ధికి, స్నేహ కోల్పోయిన వారికి ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. వడదెబ్బ నుంచి రక్షించే గుణాలు మొక్కజొన్న ఆకుల్లో కూడా ఉన్నాయన్నారు. అశ్వగంధ లాంటి ఔషధ మొక్కల పెంపు మార్కెటింగ్ విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఈవో చంద్రశేఖర్ వివరించారు. కల్తీ ఆహార నివారణకు, ఆరోగ్యకర సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంప్రదాయ వైద్యులు డాక్టర్ రవి వర్మ, "ఛాయ్" నెట్వర్క్ అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, డిజిటల్ మహిళా సంఘం సెక్రెటరీ డాక్టర్ అశ్లేష, ఉద్యాన శాఖ జెడి భాస్కర్ రెడ్డి, ఎస్కేయూ ప్రొఫెసర్ డా. రవిప్రసాద్, ఆయుర్వేదిక్ కాలేజీ విభాగాధిపతి డాక్టర్ మధుసూదన్, బిఏఎంఎస్., ఫార్మసీ కాలేజ్ విద్యార్థులు, పలువురు పారిశ్రామికవేత్తలు రైతులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఏపీఎంఏపి బోర్డు ఉప సీఈవో ప్రదీప్, ఇతర అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.